శ్రీ మహాగణాధిపతయే నమః          శ్రీ గురుభ్యోనమః          శ్రీ మహాసరస్వత్యై నమః



శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక, త్రిభాషామహాసహస్రావధాని

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవుల

### శ్రీ మద్దేవీభాగవత పురాణ ప్రవచనం నుండి

# శ్రీ మంగళ చండికా స్తోత్రం



ఫలశ్రుతి: ఒకప్పుడు త్రిపురాసుర సంహారం కోసం దేవతలకి సాయం చేసిన ఆ తల్లే మంగళ చండిక. అమ్మవారిని ప్రతి మంగళవారం మంగళచండిక, మంగళగౌరి అనే పేర్లతో పిలుస్తూ , అమ్మని పూజిస్తే చాలా మంచిది. మహాదేవుడు స్వయంగా మంగళదేవతను పూజించి ఈ 3 శ్లోకాలతో స్తోత్రం చేసాడు. తీవ్రమైన కష్టాలలో కూరుకుపోయి పనులు అవ్వక యాతన పడుతున్నవారు, ఈ అపూర్వస్తోత్రం చేస్తే ఆ తీవ్ర కష్టాలు తొలగిపోతాయి. జీవితంలో ఒక స్థాయికి వెళ్ళి సర్వపతనం అయిపోయినవారు ఈ పవిత్రస్తోత్రం చదివితే మళ్ళీ ఉద్ధరింపబడుతారు.

యోగం లేక స్వగృహం విడిచిపెట్టి అద్దె ఇళ్ళలో ఉండేవారు 3 మంగళవారములు ఈ స్తోత్రమును దేవాలయంలో అమ్మవారి సన్నిధానంలో వీలైనన్నిసార్లు పారాయణం చేసుకొని, పుణ్యాత్ములకు యథాశక్తి దక్షిణ ఇస్తే వారి స్వగృహం వారికి తిరిగివస్తుంది. పోయిన ఇల్లు మళ్ళీ కొనుక్కునే శక్తి ప్రసాదిస్తుంది అమ్మ అనుగ్రహం.

ఈ స్తోత్రాన్ని మనసు చెదరకుండా శ్రద్ధతో చదివినా, విన్నా సకల శుభములు కలుగుతాయి. అమంగళం జరుగదు. పుత్రసంతానం కలిగి తీరుతుంది.

రక్ష రక్ష జగన్మాతః ! దేవి ! మంగళచండికే |
హారికే విపదాంరాశేః హర్షమంగళకారిణే | 1 |

హర్షమంగళదక్షే చ హర్షమంగళదాయికే |
శుభే మంగళదక్షే చ శుభే మంగళచండికే | 2 |

మంగళే మంగళార్హే చ సర్వమంగళ మంగళే |
సతాం మంగళ దే దేవి సర్వేషాం మంగళాలయే | 3 |

దేవ్యాశ్చ మంగళ స్తోత్రం యః శృణోతి సమాహితః |
తన్మంగళం భవేత్తస్య న భవేత్తదమంగళం |
వర్ధతే పుత్రపౌత్రైశ్చ మంగళం చ దినే దినే ||

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు          బలం గురోః ప్రవర్ధతాం          సమస్త లోకాః సుఖినో భవంతు